పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి




# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ శనివారం, 22 ఆగస్టు-2026 balagamtv100@gmail.com పేజీలు-8


ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్



వివరాలు 3లో..

## తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

- హైకోర్టులో ముగిసిన వాదనలు
- 16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు



హైదరాబాద్, ఆగస్టు 21: తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించ నున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయ వాదులు హై కోర్టులో వాదనలు వినిపించా రు. కాంగ్రె స్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థా నానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నా మని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహ న్‌రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ంఃఔ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, మిగతా 3లో..

## ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

- సవాళ్లను అవకాశంగా మార్చుకోవాలి
- అక్టోబర్, నవంబర్ నెలలు అత్యంత కీలకం..
- పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత రాకుండా చూడాలి
- భూగర్భ జలాలను అంచనా వేసి, ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతుల కష్టాలను తీర్చాలి
- వర్క్‌షాపులో పలువురు మంత్రుల సూచన



హైదరాబాద్,ఆగస్ట్21 : ఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్నిఅన్ని విధాలుగా మిగతా 3లో..





## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ

మిగతా 3లో..

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారులకు సంజయ్ జాజు ఆదేశం






హైదరాబాద్, ఆగస్టు 21: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించేం దుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహిం చనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శు క్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలం గాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ మిగతా 3లో..

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ

## రాచయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి



- కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన


మిగతా 3లో..

## లండన్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించిన సిఎం

బ్రిటన్,ఆగస్ట్21 : లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచంలోనే అత్యంత పురాతన, ప్రతిష్మాత్మక విశ్వవిద్యాలయాల్లో ఒక టైన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శిం చారు. దాదాపు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో శుక్రవారం సీఎం ప్రతినిధి బృందంతో కలిసి పర్యటించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్ నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను కూడా ము ఖ్యమంత్రి సందర్శించారు. ఆక్స్‌ఫర్డ్ అను బంధ విద్యా సంస్థ ల్లోని నూతన సంస్థల్లో ఇది ఒకటి. ప్రొఫెసర్ మాయా ట్యూడర్, ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీ



## కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు



మిగతా 4లో..

- కొండా సురేఖపై పార్టీలో తీవ్ర వ్యతిరేకత
- సిఎం సహా నేతలంతా చర్యలకు పట్టు

## తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

- మరోమారు రాజగోపాల్ రెడ్డి వివరణ



యాదాద్రిభువనగిరి,ఆగస్ట్21 : కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 3లో..

## నటి షావుకారు జానకి మృతి

- వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత
- షావుకారు సినిమాతో పేరు స్థిరం

తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను మిగతా 3లో..



## సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్ట్

ఆదిలాబాద్,ఆగస్ట్21: బిహార్‌కు చెందిన అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను ఆదిలాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఐదుగురు నిందితులపై దేశవ్యాప్తంగా 498 కేసులు ఉన్నాయి. తెలంగాణలో 90 ఫిర్యాదులు నమోదయ్యాయి. నిందితుల నుంచి రూ.70వేల నగదు, 10 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారి బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.8 లక్షలను సీజ్ చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

## శ్రీశైలంలో వైభవంగా వరలక్ష్మీవ్రతాలు

### భారీగా తరలివచ్చిన భక్తులు

శ్రీశైలం,ఆగస్ట్21 : శ్రీశైలం మహా క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవంగా జరిగాయి. రెండో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి ఉత్తర భాగంలోని చంద్రావతి కల్యాణ మండపంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను జరిపారు. వేదికపై వరలక్ష్మిదేవి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఏర్పాటు చేసి ఉభయ దేవాలయాల అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతాల్లో 1500 మంది మహిళలు పాల్గొని వ్రతాలు నిర్వహించారు. ప్రతి భక్తురాలికి విడివిడిగా కలశాలు ఏర్పాటు చేయించి, శాస్త్రోక్తంగా వ్రతాలను జరిపించారు. వ్రతాల్లో పాల్గొన్న మహిళలకు శేష వస్త్రాలుగా చీర, రవిక, గాజులు, ప్రసాదాలను ఆలయ ఈవో శ్రీనివాసరావు అందజేశారు. వరలక్ష్మివ్రతాన్ని పురస్కరించుకుని భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్పా



- **కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు: కొండా సురేఖ**

హైదరాబాద్,ఆగస్ట్21 : కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. 'నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను'అని కొండా సురేఖ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు. మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

- **నిరసనకు దిగిన రాహుల గాంధీ**



న్యూఢిల్లీ,ఆగస్ట్20 : పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాల య్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొలుత రాహుల్ గాంధీ కాన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్‌లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పెలలెట్ గన్‌తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్‌పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.

# సావుకారు జానకికి సెం రేవంత్ సంతాపం



హైదరాబాద్,ఆగస్ట్21 : ప్రముఖ నటి, పద్మశ్రీ షావు కారు జానకి మరణించారని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్న తనం నుంచే నాటకాల్లో వివిధ పాత్రలు పోషిస్తూ కెరీర్‌ను ప్రారంభించిన షావు కారు జానకి గారు దాదాపు ఏడు దశాబ్దాల పాటు చలనచిత్ర రంగంలో తనదైన ముద్ర వేశారని అన్నారు. 'షావుకారు' సినిమాలో అసమాన ప్రతిభ కనబరిచి షావుకారు జానకిగా స్థిరపడ్డారని గుర్తుచేస్తూ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో దాదాపు 400 చిత్రాల్లోనే కాకుండా హిందీ, మలయాళ చిత్రాల్లో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించారని అన్నారు. పలు మేటి చిత్రాల్లో షావుకారు జానకి పోషించిన పాత్రలు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. చలనచిత్ర రంగంలో ఆమె లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. భగవంతుడు ఆమెకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, అమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు ముఖ్యమంత్రి గారు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అమరావతిలో వేగంగా సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు

- **మంత్రి నారాయణ**



అమరావతి,ఆగస్ట్20 : రాజధానిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులను ఈనెల 29 నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీబాల కోటేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణ మాట్లాడుతూ... ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగిందని చెప్పారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించామని.. ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఇకపై ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతుల ఎలాట్ల అభివృద్ధి కోసం ఈనెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ సహకారంతో వందల ఏళ్లనాటి ఆలయాన్ని గ్రామస్థులు తిరిగి నిర్మిస్తున్నారు. శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ బాల కోటేశ్వర స్వామి వార్ల ఆలయ నిర్మాణానికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ..తుళ్లూరు శివాలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. రాజధాని ల్యాండ్ పూలింగ్‌లో తుళ్లూరు రైతులు ఎంతగానో సహకరించారని తెలిపారు. రాజధాని రైతుల కుటుంబంలో తానూ ఒకడిగా ఉండి పూలింగ్ చేశానని చెప్పుకొచ్చారు.రైతుల త్యాగాలతో తిరిగి అమరావతి రాజధాని అయిందని మంత్రి అన్నారు. ఇదే ఆలయం నుంచి రైతులు న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్ర ప్రారంభించి విజయం సాధించారని చెప్పుకొచ్చారు. నాటి ప్రభుత్వంలో రైతులు, మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. అమరావతిలో రైతుల రిటర్నబుల్ ఎలాట్‌లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతు న్నాయన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టుల వారీగా భవనాలను పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా రాజధానిలో ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం స్పోర్ట్స్ సిటీ, రైల్వే వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు.15 రోజుల్లో సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవే కి కలిపే మూడో విడత నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలందరికీ మంత్రి నారాయణ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ సవతుల పోరు

- **సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ**



హైదరాబాద్,ఆగస్ట్20 : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ఇటీవల కాలంగా తెలంగాణ కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ పుంజు కుంటుందన్నారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పు చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుంది. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి పెట్టాలని పరోక్షంగా సూచిం చా రు. 22ఏ భూ ముల నిబంధనను కొందరు దారుణంగా దుర్విని యో గం చేస్తున్నా రని ఆరోపించారు. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభు త్వంలో సీపీఐ భాగస్వామి కాదు, ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని పేర్కొన్నారు. తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తిపెరుగుతుందన్నారు.

# పాలిటెక్నికకల విలీనంతో నష్టం లేదు: వివేక్



హైదరాబాద్,ఆగస్ట్21 : నగరంలోని మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మంత్రి వివేక్ ముఖాముఖి నిర్వహించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖ పరిధిలోకి తెచ్చిన నేపథ్యంలో విద్యార్థులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఒక్కో అంశంపై మంత్రి వారికి స్పష్టత ఇచ్చారు. ఫీజలు, పరీక్షలు, ఈసెట్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వివరించారు. ఇప్పటికే చదువుతున్న విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలగదని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్‌లలో అభివృద్ధి, ఆధునిక సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలతో అనుసంధానం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు.

# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

**జీవిత ఖైదును రద్దు చేసిన సుప్రం కోర్టు**



న్యూఢిల్లీ,ఆగస్ట్21 : హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్ద జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీం కోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా ఉంటాం: జగదీశ్ రెడ్డి



సూర్యాపేట,ఆగస్ట్20 : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కలిసి తమ సమ స్యలను విన్నవించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయంపై పోరాడాలని విద్యార్థులు సూచించారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయా లను వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రిని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జగదీష్‌రెడ్డి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కర్నాటక డిఫెన్స్ మద్యం సీజ్

హైదరాబాద్,ఆగస్ట్21 : నగరంలోని అమీర్‌పేట్‌లో కర్ణాటక డిఫెన్స్ లిక్కర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఆర్‌నగర్ ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద అనుమానాస్పదంగా మద్యం బాటిళ్లతో ఉన్న వ్యక్తిని పోలీసులు గుర్తించారు. వెంటనే అతడిని తనిఖీ చేయగా.. తొలుత నాలుగు కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు పట్టుబడ్డాయి. విచారణలో గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి మద్యం తీసుకున్నట్లు సదరు వ్యక్తి వెల్లడించాడు. దీంతో వెంటనే గోవర్ధన్ రెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించగా.. దాదాపు 51 కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో మొత్తం 55 కర్ణాటక మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారు. కర్ణాటక నుంచి తక్కువ ధరకు డిఫెన్స్ మద్యం తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయాలు జరుపుతున్నట్లు విచారణలో బయటపడింది. ఒక్కో బాటిల్‌పై రూ.300 నుంచి రూ.500 వరకు లాభం పొందుతున్నట్లు తేలింది. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని పోలీసుల అంచనా. గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు అమీర్‌పేట్ ఎక్సైజ్ సీఐ బానోత్ పటేల్ వెల్లడించారు.

# కారులో మహిళ మృతదేహం లభ్యం

- **మృతురాలిని గోదావరిఖినికి చెందిన మానసగా గుర్తింపు**


హన్మకొండ,ఆగస్ట్20 : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో కారులో మహిళ మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. బస్టాండ్ సమీపంలో రెండ్రోజులుగా పార్క్ చేసిన కారు నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. కారు డిక్కీని ఓపెన్ చేయగా మహిళ మృతదేహం మూటకట్టి ఉంది. కారు నంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. మృతురాలు గోదావరిఖనికి చెందిన మానస (33)గా గుర్తించారు. కారును మానస స్నేహితుడు వినోద్ అ÷-దదెకు తెచ్చినట్టు సమాచారం. దీంతో వినోద్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. 'కరీంనగర్‌లో గదిలో ఉన్నప్పుడు మానసకు ఫిట్స్ వచ్చాయి. ఫిట్స్, నోట్లో నుంచి నురగలు వచ్చి ఆమె చనిపోయింది. భయంతో మృతదేహాన్ని ఎల్కతుర్తి వద్ద కారులోనే వదిలి వెళ్లిపోయా' అని వినోద్ పోలీసులకు చెప్పినట్టు తెలుస్తోంది. కేసు నమోదు చేసిన ఎల్కతుర్తి పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. వినోద్ చెప్పిన విషయాలు నిర్ధరించుకునే పనిలో ఉన్నారు.

# కారులో తరలిస్తున్న 9కోట్ల నగదు స్వాధీనం



బెంగళూరు,ఆగస్ట్21 : కర్ణాటక రాజధాని బెంగళూరులో భారీగా నగదు పట్టుబడింది. కారులో తరలిస్తున్న సుమారు రూ.9 కోట్ల నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో దాడి చేసి ఈ నగదును పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బెంగళూరు నుంచి నగదును తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సమాచారం ఆధారంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కారులో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు గుర్తించి సీజ్ చేశారు. నగదును తూత్తుకుడికి తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంలో సచిన్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్



హైదరాబాద్,ఆగస్ట్21 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ముందస్తు రిజర్వేషన్‌ను ప్రోత్సహించేందుకు ఒక ప్రత్యేకమైన ఆఫర్‌ను అందుబాటు లోకి తెచ్చింది. ప్రయాణికులు తమ రాకపోకల టికెట్లను ఒకేసారి బుక్ చేసుకోవడం ద్వారా తిరుగు ప్రయాణం టికెట్‌పై 10 శాతం తగ్గింపును పొందవచ్చు. దూరప్రాంతాలకు ప్రయాణించే వారికి, అలాగే వారాంతాల్లో కుటుంబంతో కలిసే వెళ్లే వారికి ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు , ప్రయాణికులను ఆకట్టుకునేందుకు సంస్థ ఈ ప్రత్యేక పథకాన్ని డిజైన్ చేసింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రయాణికులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ యాప్ ఉపయోగించి ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవలసి ఉంటుంది. వెళ్లేందుకు, తిరిగి రావడానికి ఒకేసారి టికెట్లను రిజర్వ్ చేసినప్పుడు మాత్రమే వర్తించే ఈ ఆఫర్ ద్వారా ప్రయాణికులు తమ ప్రయాణ ఖర్చులపై మంచి ఆదా చేసుకోవచ్చు. ప్రయాణ తేదీలను ముందుగానే ఎ÷-లాన్ చేసుకునే వారికి సీట్ల లభ్యత సమస్య లేకుండా, తక్కువ ధరలోనే టికెట్ దొరికే సౌకర్యం కలగడమే కాకుండా గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునే వీలు కలుగుతుంది. టికెట్ల బుకింగ్‌కు సంబంధించిన సందేహాల నివారణకు లేదా సమాచారం కోసం సంస్థ హెల్ప్‌లైన్ నంబర్లు 040-69440000, 040-23450033 లను కూడా అందుబాటులో ఉంచింది. ప్రైవేట్ వాహన ప్రయాణాల కన్నా భద్రత, సౌకర్యం అధికంగా ఉండే ఆర్టీసీ బస్సుల సేవలను వినియోగించుకోవాలని సంస్థ కోరు తోంది. రాబోయే పండుగలు, సెలవుల సీజన్‌లో ప్రయాణించే వారు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా ఈ ముందస్తు బుకింగ్ 10 శాతం డిస్కౌంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ తీసుకుంటున్న ఈ చర్యకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# సిఎం రేవంత్ మహిళలకు శుభాకాంక్షలు



హైదరాబాద్,ఆగస్ట్21 : మంగళకరమైన శ్రావణ శుక్రవారం, సకల సౌభాగ్యాలను ప్రసాదించే శ్రీ వరలక్ష్మి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించే శుభదినం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రజలందరికీ శ్రీ వరలక్ష్మి వ్రతి మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ వరలక్ష్మి దేవి అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రతి ఇంటా సుఖశాంతులు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# (మొదటిపేజీ తరువాయి)

## ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

సన్నద్ధం చేయాలని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు. ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు. ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు. ల్గ÷తులను ఒకే పంటపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటకు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ ధరల్లో హెచ్చుతగ్గులు వచ్చినా రైతుకు నష్టం రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కోకో, వక్క, మిరియాలు వంటి అంతర పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు.్గ÷లంగాణను దేశంలోనే ఆయిల్‌పామ్ సాగులో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, రైతులకు లాభదాయకమైన వ్యవసాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉద్యాన రంగాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి తెలంగాణను పొరుగు రాష్ట్రాలకు దీటుగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ల్గ÷తుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుగానే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం తదితర అంశాలపై నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. గత ఆరు నెలలుగా వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు రైతాంగ సమస్యలపై నిరంతరం చర్చిస్తూ ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పశువులు, అటవీ జంతువులకు కూడా నీటి లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో కరువు పరిస్థితుల్లో గ్రామాల వెలుపల పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేసినట్లుగానే, అవసరమైతే అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు కూడా నీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడుతూ అన్ని జీవులు సమానంగా జీవించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎల్‌నినో కాదు.. ఎల్‌నినో తాత వచ్చినా తెలంగాణ రైతులను నిలబెట్టగలిగే శక్తి రాష్ట్రానికి ఉండాలి' అనే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు కలిసి పనిచేయాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. 'ప్రతి గ్రామానికి నీటి బ్జడెట్ ? ప్రతి రైతుకు నీటి భద్రత ? ప్రతి ఎకరానికి వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం' అనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర?సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేం దుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలోని వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్ పో (ఇలూనీబ)లను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు.అలాగే, తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్ఠించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ శశాంక, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## నటి షావుకారు జానకి మృతి

కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

## లండన్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించిన సిఎం

తెలం గాణ ప్రతినిధి బృందాన్ని క్యాంపస్‌లో కలిశారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి భారతదేశంతోనూ ప్రత్యేక అనుబంధం ఉందని.. మాజీ ప్రధాన మంత్రి దివంగత ఇందిరా గాంధీ ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు ఇతర అధికారులు, ప్రతినిధులు ఉన్నారు.

# రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ



**న్యూఢిల్లీ, ఆగస్టు 21 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతి నిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యట నలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించ నుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికా రుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

## రాచయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి


- కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీం కోర్టు నిరాకణ
- హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం ప్రక్రియలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టీజీఐఐసీ నిర్వహి స్తున్న భూముల వేలంపై జోక్యం చేసుకునేందుకు సర్వో న్నత న్యాయస్థానం నిరాకరించింది. వేలం ప్రక్రి యను సవాలు చేస్తూ జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టి వేసిం ది. ఏదైనా అభ్యంతరం ఉంటే హైకోర్టులోనే పరిష్క రించుకోవాలని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ధర్మా సనంలో జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ మోహన్ ఉన్నారు. దీంతో రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం కొనసాగించేందుకు టీజీఐఐసీకి న్యాయపర మైన అడ్డంకులు తొలగి నట్టయ్యాయి. రాయదుర్గం పాన్‌మక్తా ప్రాంతంలోని రెండు సర్వే నంబర్లలో సుమారు 11 ఎకరాల భూముల విక్రయానికి టీజీ ఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో ఎకరాకు రూ.175 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. ఈ వేలాన్ని సవాలు చేస్తూ ప్రణయ్ సింహారావు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. గతంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని, రక్షించా ల్సిన భూములనే ఇప్పుడు వేలం వేస్తున్నారని పిటిష నర్ తరఫు న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదిం చారు.పిటిషనర్ కోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. కంచ గచ్చిబౌలి భూ ములకు, ప్రస్తుతం వేలం వేయనున్న భూములకు ఎలాంటి సంబంధం లేదని, అవి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. టీజీఐఐసీ నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అంతే కాదు తదుపరి పిటీషన్‌పై విచారణకు నిరాకరించింది.

## షావుకారు జనకి మృతికి ప్రముఖుల సంతాపం

- చిరంజీవి, ఎన్టీఆర్, విజయ్‌ల సంతాపప్రకటన




**చెన్నై,ఆగస్ట్21 :** ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా షావుకారు జానకికి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. షావుకారు జానకి మరణంపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ' ప్రముఖ నటి, పద్మశ్రీ షావుకారు జానకి ఇకలేరనే వార్త ఎంతో బాధ కలిగించింది. 'షావుకారు' చిత్రంతో మొదలైన ఆమె సుదీర్ఘ సినీ ప్రస్థానం తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో దాదాపు ఏడు దశాబ్దాలపాటు కొనసాగింది. వైవిధ్యమైన పాత్రలకు తన సహజమైన నటనతో ప్రాణం పోసి, ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నటి ఆమె. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. షావుకారు జానకి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ స్పందిస్తూ.. 'తెలుగు, భారతీయ సినీ రంగంలో తనదైన ముద్ర వేసిన షావుకారు జానకి మరణవార్త ఎంతో బాధ కలిగించింది. జానకి సినీ ప్రయాణం, ఆమె పోషించిన పాత్రలు ఎప్పటికీ మన జ్ఞాపకాల్లో నిలిచిపోతాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందిస్తూ.. 'తన అద్వితీయమైన నటనతో ఎన్నో తరాల ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి అనారోగ్యంతో కన్నుమూశారనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, వేదనకు గురిచేసింది. చిత్ర పరిశ్రమలో 70 ఏళ్లకు పైగా ప్రయాణించి, లెక్కలేనన్ని పాత్రలకు జీవం పోసిన ఆమె కళా సేవ ఎల్లప్పుడూ కొనియాడదగినది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో నటించి రికార్డు సృష్టించడంతో పాటు.. పద్మశ్రీ, కలైమామణి, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలను అందుకున్న షావుకారు జానకి మరణం సినీ రంగానికి తీరని లోటు' అని అన్నారు. మా అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు స్పందిస్తూ.. 'లెజెండరీ నటి షావుకారు జానకి మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆమె హుందాతనం, గౌరవం, అద్భుతమైన నటనా ప్రస్థానం తరతరాలకూ నిలిచి ఉంటాయి. నేటి యువత ఆమె ఎంతటి గొప్ప మహోన్నతమైన వ్యక్తో తప్పకుండా తెలుసుకోవాలి. ఆమె కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి తెలియ జేస్తున్నాను. ఓం శాంతి' అని రాసుకొచ్చారు.

## పీజీ వైద్య విద్యార్థి ప్రియాంక మృతి కేసు నిందితుల రిమాండ్ మరో 14 రోజులు పొడిగింపు

**రాజమండ్రి,ఆగస్ట్21 :** పీజీ వైద్య విద్యార్థి ప్రియా ంక మృతి కేసులో నిందితులకు విధించిన రిమాం డ్‌ను కోర్టు మరోసారి పొడిగించింది. నిందితులు సురవరపు దస్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్‌లకు 14 రోజుల పాటు కోర్టు శుక్రవారం రిమాండ్ విధి ంచింది. సెప్టెంబర్ 3వ తేదీ వరకు వారికి ఈ రిమాండ్ విధించింది. రెండు రోజుల కస్టడీ పూర్తి కావడంతో నిందితులను రాజమండ్రి సెంట్రల్ జైలు సిబ్బందికి పోలీసులు అప్పగించారు. ఆగస్టు 3వ తేదీ రాజమండ్రి ప్రసాద్ ఆదిత్య మాల్ వద్ద మద్యం మత్తులో సురవరపు దస్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వ ర్డ్స్ కారును వేగంగా నడిపారు. ఆ సమయంలో స్కూటీపై వెళ్తున్న వైద్య విద్యార్థులను ఆ కారుతో బలంగా ఢీకొట్టారు. దీంతో స్కూటీపై నుంచి వైద్య విద్యార్థి ప్రియాంక కింద పడిపోయింది. ఆమెను పలుమార్లు కారుతో బలంగా ఢీకొట్టారు. ఈ ఘట నలో ఆమె తీవ్రంగా గాయపడింది. నంతరం కారు లో వారు పరారయ్యారు.

ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలా నికి చేరుకుని.. ప్రియాంకను సమీపంలోని ఆసు పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండ డంతో.. మెరుగైన వైద్య చికిత్స కోసం హైద రాబాద్‌కు తరలించారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. ఆగస్టు 9వ తేదీన ప్రియాంక మరణించింది. ప్రియాంక మృతి కేసును ఏపీ ప్రభు త్వం సీరియస్‌గా తీసుకుంది. నిందితులను కఠినం గా శిక్షించాలని ఆదేశించింది.

## అన్నవరం బస్టాండ్‌లో మంత్రి మండిపల్లి ఆకస్మిక తనిఖీ



**కాకినాడ,ఆగస్ట్20 :** అన్నవరం ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి మం డిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మహిళా ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకం అమలుపై మహిళా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోందని మహిళలు ప్రశంసలు కురిపించారు. అన్నవరం బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న మౌలిక సదుపాయాలపైనా మంత్రి ఆరా తీశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు మంత్రి సూచించారు. అనంతరం అన్నవరం ఆర్టీసీ క్యాంటీన్‌ను సందర్శించారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందితో కలిసి అల్పాహారం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ఆత్మీయంగా మాట్లాడిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## మత్స్యకారుల కోసం కొనసాగుతున్న గాలింపు

- గాలింపు చర్యలు నిరంతరంగా కొనసాగుతుంది : అచ్చన్న



**అమరావతి,ఆగస్ట్20 :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి 'ముత్యాలమ్మ' బోటులో ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన ఏడు గురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. ఒడిశాలోని పారాదీప్ తీరం వద్ద ఒక పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చే వరకు అన్ని మార్గాల్లోనూ సెర్చ్ ఆపరేషన్ ఆపే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ గాలింపు చర్యల కోసం ఏకంగా 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక ప్రత్యేక హెలికాప్టర్‌ను రంగంలోకి దించినట్లు మంత్రి అచ్చెన్నా యుడు తెలిపారు. గల్లంతైన బోటు వివరాలను మయన్మార్, పోర్ట్‌ల బెయిర్, బంగ్లాదేశ్ కోస్ట్‌గార్డ్ అధికారులకు కూడా పంపించామని, సరిహద్దు తీరప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. కేంద్ర కోస్ట్‌గార్డ్, నేవీ అధికారులతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తోం దని తెలిపారు.24 తర్వాత కొత్త అధికారి బాధ్యతలు చేపట్టినప్పటికీ గాలింపు చర్యలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతా యని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. మత్స్యకారుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం వారి రక్షణకు అన్ని విధా లుగా కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

## పవన్, లోకేశ్‌ల వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు

**అమరావతి, ఆగస్టు 21 :** వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలి యజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. శ్రీ మహా లక్ష్మి అమ్మవారిని వరలక్ష్మి స్వరూపంగా పూజిస్తామని అన్నారు. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం శ్రీ వరలక్ష్మి అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ అందాలని పవన్ ఆకాంక్షించారు. 'శ్రావణ మాసంలో నిర్వహించే పవిత్రమైన వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలకు, కుటుంబ సౌభాగ్యానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మి స్వరూపంగా పూజిస్తూ, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించే ఈ పవిత్ర పర్వదినం మన ఆధ్యాత్మిక వారసత్వంలోని గొప్ప విశిష్టతను ప్రతిబింబిస్తుంది. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం శ్రీ వరలక్ష్మి అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ అందాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# సంపాదకీయం

## ప్రియాంక బెటర్ ఛాయిస్

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల

తొలగింపు

ప్రక్రియ

సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు.

సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడంలో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడం లోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు దుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీలబాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

# కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు

- కొండా సురేఖపై పార్టీలో తీవ్ర వ్యతిరేకత
- సిఎం సహా నేతలంతా చర్యలకు పట్టు



హైదరాబాద్, ఆగస్టు 21 : మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులి వ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు సురేఖ పార్టీ నుంచి వెళ్లిపోవడం మంచిదని పలువురు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక ముందే తప్పుకోవాలన్నారు, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనాయకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రితోనూ, మరికొందరు మంత్రులతోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలినని గురువారం సమాచారం ఇచ్చారు.మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్‌డీ సుమంత్‌పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఇలాంటి వ్యవహారాల్లో ఆచితూచి అడుగేయాలనే అభిప్రాయం కూడా పార్టీలో కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ వ్యవహారం రానున్న రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయం అని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆమె మాటలపై వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. మంత్రి వివరణను పరిశీలించాక ఏం చేయాలో ఆలోచిస్తాం' అని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. పార్టీకి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. ఎవరికి వారు ఫలానా స్థానం నుంచి పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. టికెట్లు ఇవ్వడంలో సీడబ్ల్యూసీ, అధిష్ఠానానిదే తుది నిర్ణయం. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ప్రభుత్వంపై ఎందుకు వ్యాఖ్యలు చేశారు? ఆయన ఆవేదన ఏమిటి? అనేది అర్థం చేసుకున్నాం. ఆ నియోజకవర్గంలోని కొత్త, పాత నేతలను సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. నిషేధిత భూములకు సంబంధించిన 22ఏ పై భారాస అనవసర రాద్ధాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పులను సరిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని వివరించారు.

# నిరుద్యోగ యువత నుంచి భారీగా వసూళ్లు

- పోలీసుల అదుపులో ఫ్లయింగ్ బోర్డర్స్ నిర్వాహకురాలు



విశాఖపట్నం,ఆగస్ట్20: ఐరోపా దేశాల్లో ఆకర్షణీయ కొలువుల పేరిట విశాఖ, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత నుంచి భారీగా వసూలు చేసిన ఫ్లయింగ్ బోర్డర్స్ నిర్వాహకు రాలిని విశాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కన్సల్టెన్సీని నమ్మి మోస పోయిన బాధితులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో వందల మంది ఉన్నారు. ఇందులో 15 మందిపైగా బాధితులు రూ.70 లక్షల మేర కోల్పోయామంటూ విశాఖ నగరంలోని గురుద్వారా పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విశాఖ పోలీసులు సెర్చ్ వారెంట్‌తో గురువారం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం తాడిగడపలోని నిర్వాహకురాలు సౌజన్య ఇంటికి వెళ్లారు. పోలీసులు రావడం గమనించిన ఆమె ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఎంత ప్రయత్నించినా తెరవలేదు. అతికష్టంపై లోపలికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె ఇంట్లో ఉన్న బంగారం, వెండి, కొన్ని ఆస్తుల పత్రాలు, కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణాజిల్లా నుంచి ఆమెను విశాఖకు తీసుకు వస్తున్నారు. ఫ్లయింగ్ బోర్డర్స్ పేరుతో సౌజన్య, శ్రీనివాస్ దంపతులు ఓ కన్సల్టెన్సీ ఏర్పాటు చేశారు. విదేశీయుల పేరుతో ఫేక్ ఈ-మెయిల్స్ పంపి, కొన్ని నకిలీ ఇంటర్వ్యూలు చేయించి వాటిని సామాజిక మాధ్యమాల్లో పెట్టి నిరుద్యోగులకు వల వేశారు. 'తమకు ఉద్యోగాలు వచ్చాయంటూ' సోషల్ మీడియాలో తన గ్యాంగ్‌తోనే కామెంట్లు పెట్టించారు. అది నిజమని నమ్మిన వందలాది మంది నిరుద్యోగులు ఐరోపా దేశాల్లో ఉద్యోగాలు అనగానే రూ.లక్షల్లో తెచ్చి చెల్లించారు. 750 మందిపైగా నిరుద్యోగుల నుంచి రూ.11.46 కోట్లు వసూలు చేసినట్లు కృష్ణాజిల్లా పరిధిలో పలుస్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో సౌజన్య, శ్రీనివాసరావు దంపతులను అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాజాగా విశాఖలో తెరపైకి వచ్చిన బాధితుల ఫిర్యాదుతో బెయిల్‌పై ఉన్న ఆమెను మరోసారి పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఈ బాధి తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

# వరలక్ష్మీదేవిగా అభయమిచ్చిన కనకదుర్గమ్మ

- ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు
- పలు ఆలయాల్లో శ్రావణ సందడి



విజయవాడ,ఆగస్ట్20 : శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు పోటెత్తారు. వరలక్ష్మి దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. అమ్మవారికి దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. దీంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అంతరాలయ దర్శనాన్ని ఆలయ అధికారులు రద్దు చేశారు. జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దుర్గమ్మ ఆలయంతోపాటు రాష్ట్రంలో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే కొన్ని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. శాకంబరీ దేవి అలంకరణలో కుంకుళ్లమ్మ అమ్మవారు.. భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించారు. భక్తులు.. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తున్నారు. భీమవరం మావుళ్లమ్మకు నాలుగు లక్షల గాజులతో అలంకరించారు.శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారిని ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేక అలంకరణ చేశారు. ఇందుకోసం భక్తులు నాలుగు లక్షల గాజులను సమర్పించారు. నెల్లూరు జిల్లాలో శ్రావణ శుక్రవార పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, విశేషార్చనలు, సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ గుడిలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించగా.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని గాజులు, వజ్రకిరీటంతో ప్రత్యేకంగా అలంకరించారు. అటు తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విశాఖపట్నం: శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిపారు. శ్రీకనకమహాలక్ష్మి, శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు

- సంబంధం లేకుంటే ఖండించాలా కదా
- మంత్రి సురేఖపై ఎమ్మెల్యే ఆగ్రహం







హైదరాబాద్,ఆగస్టు21: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష.. పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెప్పించాలా? మీ ఎంట్టంల్గ÷న్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్‌ని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృథా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాల న్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరదన్నారు. డూప్లికేట్ మనుషులు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని. ఏమైనా ఉంటే అధిష్ఠానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.

# సీఎం అమెరికా పర్యటన రద్దు

### లండన్‌లో పర్యట ముగించుకుని రానున్న రేవంత్



హైదరాబాద్,ఆగస్ట్20 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధా నాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివ ర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివ ర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సం దర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

## నాంపల్లిగుట్ట సుందరీకరణ

# పనులు గడువులోగా పూర్తి చేయాలి



**-భక్తులు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలి..**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ,వేములవాడ:**

వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిగుట్టపై వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుందరీకరణ పనులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు.నాంపల్లిగుట్టను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసే చర్యల్లో భాగంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన విమానాన్ని ఇప్పటికే గుట్టపైకి తరలించారు. విమానం ఏర్పాటు చేయడంతో పాటు పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న ఇతర సుందరీకరణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా కలెక్టర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విమానం ఏర్పాటు, సుందరీకరణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయిన అనంతరం భక్తులు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న కలెక్టర్

నాంపల్లిగుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజల అనంతరం అర్చకులు కలెక్టర్‌కు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, తహసీల్దార్ జయంత్ కుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సినారె కళా మందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ,వేములవాడ :**

వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం భవనం ఆవరణ, లోపల జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. సినారె కళామందిరం భవనం సుందరీకరణ, లైటింగ్, సీటింగ్, సౌండ్ సిస్టం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.



## పోక్సో కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష..

**-నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకోలేరు..**
**-ఎస్పీ మహేష్ బి. గితే**



**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల :**

గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన పోక్సో కేసులో నిందితుడు అగదండి రాజేందర్‌కు నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ మహేష్ బి. గితే శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ పాఠశాల ప్రాంగణంలోకి గోడ దూకి ప్రవేశించిన అగదండి రాజేందర్ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించగా, దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు అప్పటి గంభీరావుపేట ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాగా,అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు.దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా కోర్టు మానిటరింగ్ ఎస్ఐలు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల 10 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదనలు వినిపించాగా,శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయస్థానం నేరం రుజువైనట్లు నిర్ధారించి నిందితుడు అగదండి రాజేందర్‌కు నాలుగేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించినట్ల తెలిపారు.సమాజంలో నేరాలకు పాల్పడే వారు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని, నేరస్థులకు శిక్షలు పడేలా పోలీసులు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పకడ్బందీగా దర్యాప్తు, న్యాయ ప్రక్రియ కొనసాగిస్తామని తెలిపారు. శిక్షల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని ఎస్పీ మహేష్ బి. గితే

పేర్కొన్నారు.ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్ఐ మహేష్, ప్రస్తుత డీఎస్పీ నాగేంద్రచారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ, ఎల్లారెడ్డిపేట సర్కిల్ సీఐ ఓ.వెంకటేష్, గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐలు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల, లీగల్ సపోర్ట్ పర్సన్ లహరికలను ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి..

**-సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి..**
**డీఎంహెచ్‌వో జి. ఏంజల ఆల్ఫ్రెడ్**

**బలగం టీవీ,ఇల్లంతకుంట:**

ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాజన్న సిరిసిల్ల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. ఏంజల ఆల్ఫ్రెడ్ సూచించారు. శుక్రవారం ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో జి. ఏంజల ఆల్ఫ్రెడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ డీఎంహెచ్‌వో జి. ఏంజల ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసారం వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మలేరియా, డెంగ్యూ ఆర్‌డీటీ కిట్ల నిల్వలను పరిశీలించి కొరత ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. గర్భిణీలను 12 వారాల్లోపు నమోదు చేసి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. అర్హులైన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు .'టిబీ ముక్త్ భారత్'లో భాగంగా క్షయ వ్యాధి అనుమానితులకు పరీక్షలు నిర్వహించి, పాజిటివ్‌గా తేలిన వారికి పూర్తి చికిత్స అందించాలని సూచించారు.అనంతరం మండల పరిధిలో నమోదు కాని ఓ డెంటల్ ఆస్పత్రిని గుర్తించి నోటీసు జారీ చేయడంతో పాటు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జీవన జ్యోతి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువులు ఇక ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లోనే బుక్ చేసుకోవాలి..

**-మండల వ్యవసాయ అధికారి ప్రణీత**



**బలగం టీవీ,బోయినిపల్లి :**

రైతులకు ఎరువుల బుకింగ్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఎరువుల విక్రయాల యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మండల వ్యవసాయ అధికారి ప్రణీత శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రణీత మాట్లాడుతూ

ఆగస్టు 21, 2026 నుంచి ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర అన్ని రకాల ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో లాగిన్ కావడానికి ప్రతి రైతు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని, రైతు రిజిస్ట్రేషన్ సమయంలో నమోదు చేసిన మొబైల్ నంబర్‌నే యాప్‌లో ఉపయోగించాలని తెలిపారు. ఆధార్ లేదా రైతు రిజిస్ట్రేషన్ ఐడీ నంబర్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవచ్చని అన్నారు .రైతు రిజిస్ట్రేషన్ పూర్తి కాని వారు వెంటనే సంబంధిత ఏఈఓలను లేదా మీ-సేవ కేంద్రాన్ని సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇకపై యూరియా సహా అన్ని రకాల ఎరువుల బుకింగ్ సెంట్రల్ యాప్ ద్వారానే జరుగుతుందని రైతులు గమనించాలని కోరారు.రైతులు తమ మొబైల్‌లోని గూగుల్ ప్లేస్టోర్‌లో ఎఫ్ ఎఫ్ ఎస్ అని టైప్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోయినిపల్లి మండలంలోని రైతులందరూ ఈ కొత్త విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భక్తులతో కిటకిటలాడిన భీమేశ్వరాలయం..



**బలగం టీవీ,వేములవాడ:**

శ్రావణమాసం రెండో శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శ్రీ భీమేశ్వర స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకున్నారు.భక్తులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి కోడె మొక్కులు సమర్పించారు. అనంతరం శ్రీ మాత మాణిక్యాంబ అమ్మవారు, శ్రీ గాయత్రీ మాత, శ్రీ మహాలక్ష్మీదేవికి ఒడిబియ్యం, గాజులు, చీరలు, సారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ వో రమాదేవి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, ప్రసాదాల పంపిణీ, పార్కింగ్, మహిళా భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.ఆలయంలో భక్తుల రద్దీని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సులభంగా దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టారు. ఏర్పాట్లను ఈవో రమాదేవి స్వయంగా పర్యవేక్షించారు. ఇక్కడ డీఈఓ నవీన్ కుమార్, ఏఈఓ జయకుమారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు ఉన్నారు.



## వృద్ధులను భారంగా కాకుండా మార్గదర్శకులుగా చూడాలి..

**- లోక్ అదాలత్ సభ్యుడు ఆడెపు వేణు**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

వృద్ధుల పట్ల గౌరవం, ప్రేమ, బాధ్యతతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వృద్ధులను భారంగా భావించకుండా సమాజానికి విలువైన మార్గదర్శకులుగా చూడాలని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది ఆడెపు వేణు అన్నారు.

శుక్రవారం రగుడులోని రంగినేని ట్రస్టులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి బి. పుష్పలత ఆదేశాల మేరకు, సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. లక్ష్మణాచారి సమన్వయంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆడెపు వేణు మాట్లాడుతూ వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం పలు చట్టపరమైన రక్షణలు కల్పించిందని తెలిపారు. ముఖ్యంగా మైంటెనెన్సు అండ్ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ , 2007 ద్వారా వృద్ధులకు చట్టపరమైన రక్షణలు అందుబాటులో ఉన్నాయని అన్నారు . తమ హక్కులకు భంగం కలిగినప్పుడు సంబంధిత అధికారులను లేదా న్యాయ సేవా సంస్థలను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ట్రస్టులోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, బూర మధుసూదన్, రంగినేని ట్రస్టు ప్రిన్సిపల్ వెంకట్రావు, ట్రస్టు ఇన్‌చార్జి తిరుమల్ రెడ్డి, హెడ్‌మాస్టర్ ఎండీ అంకుస్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ లింగంపల్లి మధుసూదన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులతో చెలగాటం వద్దు..

**- జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలి**
**-బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్**

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల**

పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలిగించే జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల వద్ద రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు, విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసి వేములవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.97 వల్ల వేలాది మంది విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దని అన్నారు

బీఆర్ఎస్వీ నాయకుడు మల్లారం అరుణ్ మాట్లాడుతూ జీవో నెం.97ను తక్షణమే రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోతు అనిల్, కళ్యాణ్, శ్రీనివాస్, మహేష్, ప్రవీణ్, నవీన్, శశి, అభి, పవన్ తదితరులు పాల్గొన్నారు.






## రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ప్రొహిబిషన్ & ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ మరియు కానిస్టేబుల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు 2026లో నిర్వహించగా, నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా/ఎన్నికల ద్వారా ఎన్నికైంది.

అసోసియేషన్ అధ్యక్షులుగా సయ్యద్ మొహ్సిన్ అహ్మద్, జనరల్ సెక్రటరీగా వి. అశోక్, కోశాధికారిగా వి. శ్రావణ్ రెడ్డి ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సంఘ ఐక్యతను బలోపేతం చేస్తూ సభ్యుల ప్రయోజనాల కోసం సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలి..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ధర్మ టీచర్ యూనిటీ (DTU) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విద్యా సదస్సుకు జిల్లా విద్యాధికారి ఎస్. మొండయ్య గారిని గురువారం కలెక్టరేట్ కాంప్లెక్స్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా స్ఫూర్తితో ధర్మ టీచర్ యూనిటీని ఏర్పాటు చేసి, విద్యా ప్రజాస్వామ్యీకరణ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం డీటీయూ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ, ధర్మ టీచర్ యూనిటీ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 26 హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి విద్యా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేటి సమకాలీన సమాజంలో విద్యా వ్యవస్థ, ఉపాధ్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. విద్యలో సమానత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. రాజయ్య, జిల్లా కో-కన్వీనర్ రామస్వామి, జిల్లా కోశాధికారి ఏ. కమలాకర్, ఉమ్మడి జిల్లా బాధ్యులు జంగం అంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐల బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ.

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాలు, పోలీసు శాఖలో విధుల నిర్వహణలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు సమాచారం.

బదిలీ అయిన ఎస్ఐల వివరాలు..

ఉపేంద్ర చారి — తంగళ్లపల్లి నుంచి ఇల్లంతకుంట ఎస్ఐగా బదిలీ.

అశోక్ — ఇల్లంతకుంట నుంచి తంగళ్లపల్లి ఎస్ఐగా బదిలీ.

ప్రశాంత్ రెడ్డి — కొనరావుపేట నుంచి వేములవాడ రూరల్ ఎస్ఐగా బదిలీ.

రామ్మోహన్ — వేములవాడ టౌన్ నుంచి కొనరావుపేట ఎస్ఐగా బదిలీ.

వెంకట్రాజం — వేములవాడ రూరల్ నుంచి సిరిసిల్ల టౌన్ ఎస్ఐగా బదిలీ.

బదిలీ అయిన అధికారులు తమకు కేటాయించిన కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.





## యాక్షన్ ప్యాడీ బకాయిలు చెల్లించని మిల్లర్లపై కఠిన చర్యలు..

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

గత మూడు సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను నిర్దేశిత గడువులోగా ప్రభుత్వానికి అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీ, యాక్షన్ ప్యాడీ బకాయిల చెల్లింపు, రానున్న ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు చేయాల్సిన ఏర్పాట్లపై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌరసరఫరాల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని రైస్ మిల్లర్లు గత మూడు సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ డెలివరీని గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గత సీజన్లకు సంబంధించిన యాక్షన్ ప్యాడీ బకాయిలను కూడా సకాలంలో చెల్లించాలని ఆదేశించారు. బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, అవసరమైన మౌలిక వసతులు, ధాన్యం నిల్వ, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బుచ్చిబాబు, పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పోతుగల్ గ్రామంలో 1,874 మంది లబ్ధిదారులకు కార్డుల పంపిణీ..

బలగం టీవీ, ముస్తాబాద్:

ముస్తాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ పోతుగల్ గ్రామంలో 1,874 మంది లబ్ధిదారులకు గురువారం రోజు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలిసి కార్డులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమం పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి గారి చేతుల మీదుగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారదర్శకమైన సేవల కోసమే ప్రభుత్వం వీటిని అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, వార్డు మెంబర్ జాంగా రాజు, గల్ఫ్ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, మామిళ్ల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలీసులకు జానపద కళాకారిణి మాధురి రాథోడ్ ఫిర్యాదు

బలగం టీవీ, వేములవాడ

తన పరువుకు భంగం కలిగించేలా వ్యవహరించడంతో పాటు తనపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జానపద కళాకారిణి మాధురి రాథోడ్ వేములవాడ పట్టణ పోలీసులకు గురువారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈ నెల 19న రెడ్డి భవన్‌లో ఈశ్వర్‌సాయి సతీమణి శరణ్య తనను అసభ్యకరమైన భాషతో దూషించడంతో పాటు చేయి చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఐఫోన్ చోరీ, వీడియోల ప్రచారంపై ఆరోపణలు

తనను దూషిస్తూ, దాడి చేస్తున్న దృశ్యాలను వీడియోగా చిత్రీకరించడంతో పాటు తన విలువైన రూ.50 వేల ఐఫోన్‌ను తీసుకెళ్లారని మాధురి రాథోడ్ ఆరోపించారు. అనంతరం ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్, థ్రెడ్స్ తదితర సామాజిక మాధ్యమాల్లో తనను తప్పుగా చూపించే విధంగా ప్రచారం చేసి పరువుకు భంగం కలిగించారని పేర్కొన్నారు. పలు మీడియా సంస్థలు సైతం తన వ్యక్తిగత గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించాయని ఫిర్యాదులో తెలిపారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు

మాధురి రాథోడ్ ఫిర్యాదు మేరకు ఈశ్వర్‌సాయి సతీమణి శరణ్యపై కేసు నమోదు చేసినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. అలాగే ఫిర్యాదులో పేర్కొన్న మీడియా సంస్థలపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

## రోడ్డు కోసం చిన్నారి వినతి.. వీడియో వైరల్

### సీఎం సార్.. మా భవిష్యత్ కోసం రోడ్డు వేయించండి

బలగం టీవీ, గన్నేరువరం




గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి మండల కేంద్రంతో పాటు ఇల్లంతకుంట మండలానికి మంజూరైన రోడ్డు పనులు పూర్తికాకపోవడంతో రహదారి అధ్వానంగా మారింది. దీంతో జంగాపల్లి గ్రామానికి చెందిన మూడో తరగతి విద్యార్థిని శ్వేతాన్షి చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

‘గుడ్ మార్నింగ్ ఎవరీ వన్.. మై నేమ్ ఇస్ శ్వేతాన్షి.. స్టడీ థర్డ్ క్లాస్’ అంటూ తనను తాను పరిచయం చేసుకున్న చిన్నారి.. గ్రామంలోని రహదారి దుస్థితిని ఇంగ్లీషులో వివరించింది. రోడ్డు అధ్వానంగా ఉండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపింది.

### ‘మా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకోండి’

తమకు మంచి రోడ్డు కావాలని కోరిన శ్వేతాన్షి.. రహదారి పరిస్థితి చాలా దారుణంగా ఉందని పేర్కొంది. పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపింది. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సీఎం సార్‌ను కోరింది.

మూడో తరగతి చదువుతున్న చిన్నారి తన గ్రామ రహదారి సమస్యను ధైర్యంగా వివరించి పరిష్కారం కోరడంతో ఈ వీడియో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# సూపర్ మార్కెట్‌లో చోరీ..

## షట్టర్ తాళాలు పగులగొట్టి నగదు, వస్తువులు అపహరణ..

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్‌లో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. షట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణంలోకి ప్రవేశించిన దుండగులు నగదుతో పాటు పలు వస్తువులను అపహరించినట్లు సమాచారం. ఉదయం చోరీ విషయం వెలుగులోకి రావడంతో నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. సూపర్ మార్కెట్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. చోరీకి గురైన నగదు, వస్తువుల పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## పెన్షన్ దరఖాస్తులకు ఈ నెల 31 తుది గడువు..



**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి..**

**-జలసిరి పనులను పకడ్బందీ ప్రణాళికతో చేపట్టాలి..**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 31వ తేదీ తుది గడువు అని, అర్హులైన వారు సకాలంలో దరఖాస్తు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి గురువారం ఎంపీడీవోలు, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్.. చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, జలసిరి పనులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా బాధితులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులు సమర్పించే ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.మున్సిపాలిటీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు. ఆధార్, వయసు ధ్రువీకరణ, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్ తదితర పత్రాలు సిద్ధంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.

**రూ.5 లక్షల్లోపు ఇందిరమ్మ ఇల్లు..**

ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు రూ.5 లక్షల్లోపు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చందుర్తి మండలం కట్టలింగంపేటలో రూ.5 లక్షల్లోపు నిర్మించిన నమూనా ఇళ్లను లబ్ధిదారులకు చూపించి, అనవసర వ్యయం లేకుండా నిర్మాణాలు చేపట్టేలా సూచించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు నిరంతరం సమీక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి నిర్మాణాల వేగాన్ని పెంచాలని ఆదేశించారు. రెండో దశలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేసి ఇళ్ల మంజూరు చేపట్టాలని సూచించారు.

**జలసిరి పనులు వేగవంతం..**

వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఫాంపాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, సామాజిక ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా అవసరమైన పనులను గుర్తించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.రైతులు తమ పొలాల్లో అవసరమైన ఫాంపాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ వంటి పనులను ఈజీఎస్ ద్వారా చేపట్టుకునే అవకాశం ఉందని వారికి వివరించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

**ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు..**

రైతులకు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కూరగాయలు, పప్పుధాన్యాలు, ఆయిల్‌పామ్, నువ్వులు, వేరుశనగ తదితర పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితిని రైతులకు వివరించి, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా సూచించాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావం, పంట మార్పిడి, నీటి సంరక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణపై రూపొందించిన పోస్టర్లను గ్రామాల్లో పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో, పీడీ హౌసింగ్ వెంకట మాధవరావు, డీఆర్డీవో లక్ష్మీనారాయణ, డీఏఓ అఫ్జల్ బేగం, హార్టికల్చర్ అధికారి శరత్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల బొప్పాపూర్‌లో వెంచర్ల హద్దుల తొలగింపు..

**- పంచాయతీ స్థలాల పరిరక్షణకు నూతన పాలకవర్గం చర్యలు..**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గత పంచాయతీ పాలకవర్గం హయాంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్లాట్ల హద్దు రాళ్ల తొలగింపు, గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాల పరిరక్షణ అంశం చర్చనీయాంశంగా మారింది. నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంలోని సర్పంచ్ భర్త, పలువురు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కలిసి కొన్ని వెంచర్లలోని ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించినట్లు గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు తెలిపారు.వెంచర్లు ఏర్పాటు చేసిన సమయంలో ఒక వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన సుమారు 700 గజాల స్థలాన్ని కాపాడేందుకు నూతన పాలకవర్గం హద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి భర్త, బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**పంచాయతీ స్థలం లేకపోవడంతో హద్దు రాళ్ల తొలగింపు..**

గండి కోట రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన స్థలం లేకపోవడంతో, ప్లాట్ల హద్దు రాళ్లను గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో పూర్తిగా తొలగించినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అదే సమయంలో మంద రాజుకు సంబంధించిన స్థలంలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన 700 గజాల స్థలాన్ని పరిరక్షించేందుకు హద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

**పంచాయతీ కార్యదర్శి పాత్రపై గ్రామస్థుల విమర్శలు..**

ఈ వెంచర్లు ఏర్పాటు చేసిన సమయంలో రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సంతోష్ ప్రస్తుతం కూడా ఇదే గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఆయనకు తెలియకుండా వెంచర్లు ఎలా ఏర్పాటయ్యాయి? గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటి పరిరక్షణలో నిర్లక్ష్యం ఎందుకు జరిగింది? అనే ప్రశ్నలను పలువురు గ్రామస్థులు లేవనెత్తుతున్నారు. గత పాలకవర్గాలకు పంచాయతీ కార్యదర్శి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు కూడా గ్రామంలో వినిపిస్తున్నాయి.

**పంచాయతీ స్థలాలను కాపాడాలని డిమాండ్..**

గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాలు భవిష్యత్తులో అన్యాక్రాంతం కాకుండా అధికారులు



సమగ్రంగా పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంబంధిత వెంచర్లకు అనుమతులు, సర్వే నంబర్లు, లే-అవుట్ వివరాలు, పంచాయతీకి కేటాయించిన స్థలాల విస్తీర్ణం, ప్రస్తుతం వాటి పరిస్థితిపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇవే కాకుండా గ్రామంలోనీ పలు వెంచర్లలో గ్రామపంచాయతీ కి కేటాయించిన స్థలాలను కూడా గ్రామ పంచాయతీ పాలక వర్గం,అధికారులు గుర్తించి అట్టి స్థలాలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాలను కాపాడేందుకు నూతన పాలకవర్గం స్వయంగా వెంచర్లలో హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట్ల ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించడం వంటి చర్యలు చేపట్టడాన్ని పలువురు గ్రామస్థులు అభినందించారు. పంచాయతీకి చెందాల్సిన స్థలాలన్నీ రికార్డుల ప్రకారం గుర్తించి, వాటిని పంచాయతీ ఆధీనంలోకి తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బాధిత మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రం ద్వారా సత్వర సేవలు..



**-ఎస్పీ మహేష్ బి. గితే**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

మహిళలు, చిన్నారులపై జరిగే లైంగిక, భౌతిక దాడుల బాధితులకు భరోసా కేంద్రం ద్వారా సత్వర సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించి అక్కడ బాధితులకు అందుతున్న సేవలను ఎస్పీ మహేష్ బి. గితే పరిశీలించారు. భరోసా కేంద్రంలో బాధితులకు అందిస్తున్న న్యాయ సలహాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్యపరంగా తీసుకుంటున్న చర్యలు, మహిళల వేధింపులకు సంబంధించి నమోదవుతున్న కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. మహిళల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు, చిన్నారులపై వేధింపులు, లైంగిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధితులకు తక్షణ సహాయం, న్యాయ పరిరక్షణతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితురాలిని గౌరవప్రదంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, అవసరమైన సహాయాన్ని సత్వరమే అందించాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భరోసా కేంద్రం అందిస్తున్న సేవలపై విద్యార్థులు, మహిళల్లో మరింత అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భరోసా కేంద్రం సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి సహాయం పొందేలా అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ వెంట డీసీఆర్‌బీ సీఐ మొగిలి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ ఎ. శిల్ప, లీగల్ సపోర్ట్ పర్సన్ లహారిక, సపోర్ట్ పర్సన్స్ స్వభావతి, రిచా, రిసెప్షనిస్ట్ మల్లేశ్వరి ఉన్నారు.



# ఖేలో ఇండియా పథకం
# భారత క్రీడారంగానికి గేమ్ చేంజర్



## జ్వాలా గుత్తా రూ. 29,054 కోట్ల భారీ బడ్జెట్‌తో నూతన ప్రణాళికలు

బలగం టీవీ, హైదరాబాద్

కొత్త ఖేలో ఇండియా పథకం దేశ క్రీడారంగ రూపురేఖలను మార్చే విప్లవాత్మక ప్రాజెక్ట్ అని దిగ్గజ షట్లర్ గుత్తా జ్వాల ప్రశంసలు కురిపించారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ పథకం క్రీడారంగంలో పెనుమార్పు తీసుకొచ్చే గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని, నిజానికి ఇలాంటి పథకం ఎప్పుడో రావాల్సిందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అందించిన మద్దతు వల్లే తాను ఈ స్థాయికి ఎదిగానని గుర్తుచేసుకున్నారు. క్షేత్రస్థాయి నుంచి క్రీడల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల చిన్నారులను ఆటల వైపు ప్రోత్సహించడానికి తల్లిదండ్రులు ధైర్యంగా, సురక్షితంగా భావిస్తారని వెల్లడించారు.

ఈ సమావేశంలో భారత క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) రీజినల్ డైరెక్టర్ విష్ణు సుధాకరన్, ఢిల్లీ ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. హిమబిందు మాట్లాడుతూ.. 2026-31 కాలానికి గాను అమలయ్యే ఈ పథకానికి గతంతో పోలిస్తే బడ్జెట్‌ను ఏకంగా 8 రెట్లు పెంచి రూ. 29,054 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ఈ భారీ కేటాయింపుల ద్వారా పథకం నుంచి లబ్ధి పొందే అథ్లెట్ల సంఖ్యను 30 వేల మందికి విస్తరించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో రూపుదిద్దుకున్న ఈ పథకం కింద తెలంగాణలో ఇప్పటికే 33 ఖేలో ఇండియా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరిలోని స్టేట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రస్తుతం వందలాది మంది అథ్లెట్లు అత్యుత్తమ శిక్షణ పొందుతున్నారు. కాగా, ఈ ఏడాది చివర్లో నిర్వహించే ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇవ్వనుంది. అట్టడుగు స్థాయి నుంచి ప్రతిభను వెలికితీసి, క్రీడా అకాడమీలను బలోపేతం చేస్తూ అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీఎస్) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనిబాలా దేవి తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చారిత్రాత్మక పతకం ఖాయం

## 15 ఏళ్ల కరువుకు తెరదించిన గాయత్రి గోపీచంద్ - త్రీసా జాలీ ద్వయం

బలగం టీవీ, హైదరాబాద్

బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత మహిళల జోడీ గాయత్రి గోపీచంద్, త్రీసా జాలీ సంచలనం సృష్టించారు. మహిళల డబుల్స్ విభాగంలో సెమీఫైనల్‌కు దూసుకెళ్లడం ద్వారా దేశానికి చారిత్రాత్మక పతకాన్ని ఖాయం చేశారు. తద్వారా ఈ విభాగంలో గత 15 ఏళ్లుగా వేధిస్తున్న పతక నిరీక్షణకు తెరదించారు. 2011లో గుత్తా జ్వాల - అశ్విని పొన్నప్ప జంట కాంస్యం సాధించిన తర్వాత, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం ఖరారు చేసిన రెండో భారతీయ మహిళల డబుల్స్ జోడీగా గాయత్రి-త్రీసా చరిత్రకెక్కారు.

శుక్రవారం జరిగిన ఉత్కంఠభరిత క్వార్టర్ ఫైనల్ పోరులో అద్భుతమైన పోరాట పటిమ కనబరిచిన ఈ భారత ద్వయం.. చైనాకు చెందిన నాలుగో సీడ్ జంట జియా యీ ఫాన్ - ఘాంగ్ షు గ్జియాన్‌లపై చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. తొలి సెట్‌ను 16-21తో కోల్పోయినప్పటికీ అధైర్యపడకుండా పుంజుకున్న గాయత్రి-త్రీసాలు, తదుపరి రెండు సెట్లను 21-15, 21-13 తేడాతో కైవసం చేసుకుని మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. అంతకుముందు ప్రీక్వార్టర్స్‌లోనూ ఏడో సీడ్ జపాన్ జోడీకి షాకిచ్చిన ఈ జోడీ, పీవీ సింధు వంటి స్టార్ ఆటగాళ్లు నిష్క్రమించినా తమ అద్భుత ఆటతీరుతో భారత్ ఆశలను సజీవంగా నిలిపింది.

ఈ చారిత్రక ఘనతపై దిగ్గజ షట్లర్ గుత్తా జ్వాల సంతోషం వ్యక్తం చేశారు. నూతన ఖేలో ఇండియా పథకం దేశీయ క్రీడారంగ రూపురేఖలను మార్చే విప్లవాత్మక ప్రాజెక్ట్ అని ప్రశంసించారు. 2026-31



కాలానికి రూ. 29,054 కోట్ల భారీ బడ్జెట్‌తో అమలవుతున్న ఈ పథకం ద్వారా లబ్ధి పొందే అథ్లెట్ల సంఖ్యను 30 వేలకు పెంచడం శుభపరిణామమన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో తెలంగాణలో ఇప్పటికే 33 ఖేలో ఇండియా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని, ఈ ఏడాది చివర్లో జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుందని క్రీడాధికారులు వెల్లడించారు.

## ఎఫ్ఎమ్ఎస్‌సీఐ ఇండియన్ నేషనల్ కార్ రేసింగ్
# ఛాంపియన్‌షిప్ లోగో ఆవిష్కరణ




బలగం టీవీ, హైదరాబాద్

భారత మోటార్‌స్పోర్ట్స్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీటీఆర్–జేకే టైర్ ఎఫ్ఎమ్ఎస్‌సీఐ ఇండియన్ నేషనల్ కార్ రేసింగ్ ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఈ సీజన్‌కు సంబంధించిన లోగోను బుధవారం మోటార్‌స్పోర్ట్స్ ప్రముఖులు ఆవిష్కరించారు.

చెన్నై టర్బో రైడర్స్ (సీటీఆర్), జేకే టైర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ దేశంలో మోటార్‌స్పోర్ట్స్ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొనసాగనుంది.

సెప్టెంబర్ 11 నుంచి తొలి రౌండ్

ఛాంపియన్‌షిప్ తొలి రౌండ్ పోటీలు సెప్టెంబర్ 11న కోయంబత్తూరులోని కరి మోటార్ స్పీడ్‌వేలో ప్రారంభం కానున్నాయి. మూడో రౌండ్ అక్టోబర్ 23 నుంచి 25 వరకు కోయంబత్తూరులోనే జరుగుతుంది. నాలుగో రౌండ్ నవంబర్ 13 నుంచి 15 వరకు బెంగళూరులోని బ్రెన్ రేస్‌వేలో నిర్వహించనున్నారు. ప్రతిష్ఠాత్మక గ్రాండ్ ఫినాలే డిసెంబర్ 11 నుంచి 13 వరకు మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరగనుంది. భారత్‌లో తొలి అంతర్జాతీయ మోటార్ రేస్‌కు కూడా ఈ సర్క్యూట్ ఆతిథ్యమిచ్చింది.

యువ రేసర్లకు ప్రధాన వేదిక

దాదాపు మూడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ జాతీయ ఛాంపియన్‌షిప్ దేశంలోని యువ రేసింగ్ డ్రైవర్లకు ప్రతిభను నిరూపించుకునేందుకు కీలక వేదికగా నిలుస్తోంది. వివిధ విభాగాల్లో దేశవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ రేసర్లు పోటీపడనున్నారు.

లోగో ఆవిష్కరణ కార్యక్రమానికి తమిళనాడు మత్స్యశాఖ మంత్రి శ్రీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎఫ్ఐఏ అంతర్జాతీయ కార్టింగ్ కమిషన్ అధ్యక్షుడు అక్బర్ ఇబ్రహీం, ఎఫ్ఎమ్ఎస్‌సీఐ అధ్యక్షుడు అరిందం ఘోష్, సీటీఆర్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా సుందీప్ ఆనంద్, జేకే టైర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీనివాసు అల్లాఫన్‌తో పాటు పలువురు క్రీడా ప్రముఖులు, రేసింగ్ జట్లు పాల్గొన్నారు.

# క్వార్టర్ ఫైనల్లో సాత్విక్—చిరాగ్ జోడీ ఓటమి

## మూడో పతకంపై ఆశలు ఆవిరి

బలగం టీవీ, హైదరాబాద్

బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి పోరాటం క్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. మూడోసారి ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో పతకం సాధించాలన్న భారత జోడీ ఆశలు ఆవిరయ్యాయి.

శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ చైనా జోడీ లియాంగ్ వీ కెంగ్–వాంగ్ చాంగ్ చేతిలో సాత్విక్–చిరాగ్ 18–21, 9–21 తేడాతో ఓటమిపాలయ్యారు. తొలి గేమ్‌లో కొంతమేరకు పోరాడిన భారత జోడీ.. రెండో గేమ్‌లో పూర్తిగా తేలిపోయింది.

రెండుసార్లు కాంస్య పతకాలు

సాత్విక్–చిరాగ్ జోడీ గతంలో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో పతకాలు సాధించింది. 2022, 2025లో అద్భుత ప్రదర్శనతో కాంస్య పతకాలను సొంతం చేసుకుంది. ఈసారి కూడా పతకం ఖాయమని భావించిన అభిమానులకు క్వార్టర్ ఫైనల్ ఓటమి నిరాశ కలిగించింది.

ఇక ఈ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. మహిళల డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్–త్రిసా జాలీ జోడీ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లగా.. పురుషుల విభాగంలో సాత్విక్–చిరాగ్ జోడీ నిష్క్రమించింది.





# సచిన్ ప్రపంచ రికార్డును సమం చేసిన జో రూట్

## 167వ టెస్టులోనే 68వ హాఫ్ సెంచరీ సాధించిన ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్

బలగం టీవీ, హైదరాబాద్

ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో మరొక అద్భుతమైన మైలురాయిని అందుకున్నాడు. పాకిస్థాన్‌తో హెడింగ్లే వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అర్ధశతకంతో రాణించిన రూట్, భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న అరుదైన ప్రపంచ రికార్డును సమం చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లతో 66 పరుగులు చేసిన రూట్.. తన టెస్ట్ కెరీర్‌లో 68వ హాఫ్ సెంచరీని నమోదు చేసి, అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్ల జాబితాలో సచిన్‌తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు.

ఈ రికార్డు సాధించడంలో రూట్ ప్రదర్శించిన వేగం విశేషంగా నిలిచింది. సచిన్ టెండూల్కర్ తన సుదీర్ఘ కెరీర్‌లో 200 టెస్టులు ఆడి 68 హాఫ్ సెంచరీలు చేయగా, జో రూట్ కేవలం 167వ టెస్టులోనే, అంటే సచిన్ కంటే 33 మ్యాచ్‌లు తక్కువగా ఆడి ఈ ఘనత సాధించడం గమనార్హం. ఇదే మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో మరో అర్ధశతకం సాధిస్తే, టెస్టుల్లో 69 హాఫ్ సెంచరీలతో సచిన్ రికార్డును అధిగమించిన ఏకైక బ్యాటర్‌గా రూట్ చరిత్ర సృష్టిస్తాడు.

హాఫ్ సెంచరీల రికార్డుతో పాటు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డుపై కూడా రూట్ దృష్టి సారించాడు. ప్రస్తుతం 41 టెస్ట్ సెంచరీలతో ఉన్న అతడు, సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలిస్ (45 సెంచరీలు) మార్కుకు చేరువలో ఉన్నాడు. ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను బట్టి సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన 51 టెస్ట్ సెంచరీల ఆల్-టైమ్ రికార్డును అధిగమించే సామర్థ్యం ఉన్న ఏకైక సమకాలీన ఆటగాడిగా రూట్ నిలిచాడని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.



# గోవా జట్టులోనే అర్జున్ టెండూల్కర్

## జెర్సీ మారే ప్రసక్తే లేదని స్పష్టీకరణ టీమిండియా కల నెరవేరకపోయినా దేశవాళీ క్రికెట్‌పైనే పూర్తి దృష్టి

బలగం టీవీ, హైదరాబాద్

దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తన క్రికెట్ కెరీర్‌పై కీలక నిర్ణయం తీసుకున్నాడు. టీమిండియా తరఫున ఆడాలనే కల ఇప్పటికీ నెరవేరకపోయినప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో ఒకే జట్టుకు సుదీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించాలని భావిస్తున్నట్లు స్పష్టం చేశాడు. నాలుగేళ్ల క్రితం గోవా జట్టుకు మారిన అర్జున్, ప్రస్తుతానికి జట్టు మారే ఆలోచన ఏదీ లేదని స్పష్టమైన ప్రకటన చేశాడు.

కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న అర్జున్, ఇటీవల గోవా జట్టు చేపట్టిన ఒమన్ పర్యటనకు దూరమయ్యాడు. దీంతో అతడు మళ్లీ వేరే రాష్ట్ర జట్టుకు మారబోతున్నాడంటూ ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై స్పందించిన అర్జున్, తాను గోవాకే కట్టుబడి ఉన్నానని తెలిపాడు. 2022-23 సీజన్‌కు ముందు ముంబై జట్టులో బెంచ్ కే పరిమితం కావడం ఇష్టం లేక గోవాకు మారినట్లు ఒక పాడ్‌కాస్ట్‌లో గుర్తు చేసుకున్నాడు. ఇప్పటివరకు గోవా తరఫున అన్ని ఫార్మాట్లలో కలిపి 50 వికెట్లు పడగొట్టాడు.

కాగా, ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ నుంచి ట్రేడింగ్ పద్ధతిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి మారినప్పటికీ అర్జున్ రాత మారలేదు. లీగ్ దశలోని చివరి మ్యాచ్‌లో మాత్రమే అతనికి ఆడే అవకాశం లభించింది. ఏదేమైనా రంజీ ట్రోఫీలో ఆడాలనే తన కలను గోవా తరఫున రాజస్థాన్‌పై ఆడి నెరవేర్చుకున్నానని, మున్ముందు కూడా గోవా జట్టు తరఫునే మెరుగ్గా రాణించి దేశవాళీ క్రికెట్‌లో స్థిరపడతానని అర్జున్ ధీమా వ్యక్తం చేశాడు.



# కుల్దీప్‌కు అండగా స్పిన్ కోచ్..

## 'అతను మ్యాచ్ విన్నర్.. ఒక్క మ్యాచ్‌తో అంచనా వేయొద్దు'

బలగం టీవీ, హైదరాబాద్

శ్రీలంకతో తొలి టెస్టులో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు టీమిండియా స్పిన్ కోచ్ సాయిరాజ్ బహుతులే అండగా నిలిచారు. కుల్దీప్ ఎప్పటికీ మ్యాచ్ విన్నరేనని, భారత జట్టు ప్రణాళికల్లో అతను కీలక ఆటగాడని స్పష్టం చేశారు. రెండో టెస్టులో కుల్దీప్ పుంజుకుంటాడన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో కుల్దీప్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 25 ఓవర్లకు పైగా బౌలింగ్ చేసి ఒకే వికెట్ పడగొట్టాడు. మరోవైపు యువ స్పిన్నర్ మానవ్ సుతార్ 10 వికెట్లతో, రవీంద్ర జడేజా నాలుగు వికెట్లతో సత్తాచాటారు. దీంతో కుల్దీప్ ప్రదర్శనపై విమర్శలు వచ్చాయి. రెండో టెస్టుకు అతడిని పక్కనపెట్టి 33 ఏళ్ల సారాన్ష్ జైన్‌కు అవకాశం కల్పించవచ్చనే ప్రచారం కూడా సాగుతోంది.

గాలే పరిస్థితులు ప్రతికూలం

ఈ వాదనలను సాయిరాజ్ బహుతులే కొట్టిపారేశారు. గాలేలో పరిస్థితుల కారణంగానే కుల్దీప్ భిన్నమైన పాత్ర పోషించాల్సి వచ్చిందన్నారు. పిచ్ నెమ్మదించిన కొద్దీ బంతి వేగాన్ని అందుకు అనుగుణంగా మార్చుకోవాలని సూచించినట్లు తెలిపారు.

బంతి మెరుపు కోల్పోయిన తర్వాత కూకబుర్రా బంతి మెత్తబడుతుందని, అలాంటి బంతితో ఫింగర్ స్పిన్నర్లతో పోలిస్తే మణికట్టు స్పిన్నర్లు రాణించడం కష్టమవుతుందని వివరించారు. బంతి మెత్తబడటంతో సీమ్ కిందికి వెళ్లిపోతుందని పేర్కొన్నారు.

ఒక్క మ్యాచ్‌తో అంచనా వద్దు

కుల్దీప్ తన పాత్రను సమర్థంగా పోషించేందుకు పూర్తి స్థాయిలో ప్రయత్నిస్తున్నాడని బహుతులే తెలిపారు. ఒక్క మ్యాచ్‌లో విఫలమైనంత మాత్రాన అతని సామర్థ్యంపై నిర్ణయానికి రావడం సరికాదన్నారు. జట్టు ప్రణాళికల్లో కుల్దీప్ ముఖ్యమైన ఆటగాడని స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా శ్రీలంకతో రెండో టెస్టు ఆదివారం కొలంబో వేదికగా ప్రారంభం కానుంది. తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టులోనూ గెలిచి సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

### తొలి టెస్టులో పాక్ చిత్తు

బలగం టీవీ, హైదరాబాద్

పేసర్లు ఒలీ రాబిన్సన్ (3/29), జోఫ్రా ఆర్చర్ (3/50), జోష్ టంగ్ (3/43) ముప్పేట దాడితో పాకిస్థాన్‌పై ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. మూడు రోజుల్లోనే ముగిసిన తొలి టెస్టులో ఇన్నింగ్స్ 103 పరుగుల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 366/8తో శుక్రవారం ఆట కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 409 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఆతిథ్య జట్టుకు 238 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ బ్యాటర్లు ఇంగ్లండ్ పేసర్ల ధాటికి నిలువలేకపోయారు. 37.3 ఓవర్లలో 135 పరుగులకే పాక్ ఆలౌటైంది. మహ్మద్ రిజ్వాన్ (41) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. రాబిన్సన్ బంతితో సత్తా చాటడంతో పాటు మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఆర్చర్, టంగ్ కూడా చెరో మూడు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించారు.

27 నుంచి రెండో టెస్టు

ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ శుభారంభం చేసింది. రెండో టెస్టు ఈ నెల 27 నుంచి ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో జరగనుంది.

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com

# తల్లిదండ్రుల మధ్య సేదదీరిన విజయ్ దేవరకొండ



ఫోటోను షేర్ చేసిన రష్మిక మందన్నా టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ తన కుటుంబంతో గడిపిన మధురమైన క్షణాలకు సంబంధించిన ఒక క్యూట్ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకు న్నారు. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. భారీ వర్షాల కారణంగా విజయ్ తాజా సినిమా షూటింగ్ అనూహ్యంగా రద్దు కాగా, ఆ సమయాన్ని ఆయన పూర్తిగా తన కుటుంబంతో కలిసి విశ్రాంతిగా గడపాలని నిర్ణయించుకున్నారు. చిన్నతనంలో తాను ఎంతో ఇష్టపడే ప్రదేశంలో, తన తల్లిదండ్రుల మధ్య హాయిగా నిద్రపోతున్న ఒక అరుదైన ఫోటోను ఆయన తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఈ పిక్‌కు విజయ్ క్యాప్షన్ ఇస్తూ, వర్షం కారణంగా షూటింగ్ రద్దయిందని, చిన్ననాటి ఇష్టమైన ప్రదేశంలో మధ్యాహ్నం పూట ఇలా ప్రశాంతంగా నిద్రపోవడం వల్ల తన ఎనర్జీ రీఛార్జ్ అయిందని తెలిపారు. అంతేకాకుండా, ఈ అందమైన ఫోటోను తన సతీమణి, ప్రముఖ నటి రష్మిక మందన్న తీశారంటూ ఆమెకు ప్రత్యేకంగా క్రెడిట్ ఇవ్వడం విశేషం. ఈ దంపతుల అన్యోన్యతను చూసి అభిమా నులు మురిసిపోతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహ బంధంలోకి అడుగు పెట్టిన విజయ్, రష్మిక జోడీ ఆన్ స్క్రీన్‌పై కూడా మరోసారి సందడి చేయడానికి సిద్ధమ వుతోంది. రాహుల్ సాంకృత్యాన్ దర్శక త్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పీరియా డికల్ డ్రామా 'రణబాలి' చిత్రంలో ఈ రియ ల్ లైఫ్ కపుల్ ఆన్ స్క్రీన్‌పై జంటగా నటిస్తున్నారు.

# CINEMA




# 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో






నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసు కున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

# మమితా బైజు.. మరో మూవీతో సిద్ధం



'ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.

# రంభ ఊర్వశి మేనక నుంచి మరో పాట విడుదల




'రంభ ఊర్వశి మేనక' అంటూ అల్లరి చేయడానికి సిద్ధమయ్యారు అల్లరి నరేశ్. ఆయన ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇందులోని రెండో పాటను విడుదల చేశారు. 'బ్యాడ్ టైమ్ బ్యాండ్ బాజా' అంటూ సాగే ఈ పాటలో వెల్లవే పేదరికం.. ఇక్కడే ఇల్లరికం అనే లిరిక్స్ నేపథ్యానికి తగినట్లుగా ఉన్నాయి. చంద్రమోహన్ చింతా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నరేశ్‌కు జోడీగా సురభి నటించారు.

# మ్యూజికల్ డ్రామా..జగమే సంగీతం

## అమెజాన్‌లో 4నుంచి వెబ్ సీరిస్

టాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన మ్యూజికల్ డ్రామా సిరీస్ 'జగమే సంగీతం' ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించింది. కర్ణాటక సంగీత నేపథ్యంతో రూపొందిన ఈ ఒరిజినల్ సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి ప్రసారం కానుంది. ప్రముఖ హిందీ సిరీస్ 'బందిష్ బాండిట్స్' స్ఫూర్తితో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌ను పల్నాటి సూర్య ప్రతాప్ సృష్టించి దర్శకత్వం వహించగా, సుష్మిత కొణిదెల నిర్మించారు. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మధుబాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వంగాల సూర్య మనోజ్, శ్రావణి సముద్రాల, ఎ.ఆర్. ప్రభావ్ ఈ సిరీస్‌కు కథను అందించగా, విశాల్ చంద్రశేఖర్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కర్ణాటక సంగీత సంప్రదాయాలను సమకాలీన శ్రుతులతో మేళవిస్తూ ఆయన అందించిన స్వరాలు ఈ కథకు ప్రాణం పోశాయని చెప్పవచ్చు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో తెలుగుతో పాటు తమిళ డబ్బింగ్ వెర్షన్, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది.ఈ కథ విషయానికొస్తే.. కర్ణాటక సంగీత వారసత్వాన్ని కలిగిన కుటుంబం మరియు దాని మూలాల చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. తన తాత గారి సంగీత వారసత్వాన్ని కొనసాగించాలనుకునే బాలు అనే యువకుడు.. కుటుంబ బంధాలు, రహస్యాలు, సాంప్రదాయ కట్టుబాట్ల మధ్య ఎలా నలిగిపోయాడనేదే ప్రధానాంశం. తన కుటుంబం నిర్మించిన ప్రతిష్టను కాపాడుకుంటూనే, తనకంటూ ప్రత్యేకమైన కళాత్మక స్వరాన్ని ఎలా కనుగొన్నాడనే భావోద్వేగ ప్రయాణాన్ని ఇందులో



చూపించనున్నారు. సంగీతంలోని భావోద్వేగ శక్తిని చాటిచెప్పే హృద్యమైన కథే 'జగమే సంగీతం' అని, సంప్రదాయం, ఆశయం వంటి అంశాలను ఇది అద్భుతంగా అన్వేషిస్తుందని తెలిపారు. అలాగే నిర్మాత సుష్మిత కొణిదెల మాట్లాడుతూ.. సంగీతం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా, ఆ కుటుంబంలోని ప్రేమ, సంఘర్షణలను తెలిపే భావోద్వేగ భాషగా ఎలా మారుతుందో ఈ సిరీస్ ద్వారా చూపిస్తున్నామని పేర్కొన్నారు. అసాధారణ నటీనటులతో తెరకెక్కిన ఈ సంగీత భరిత ప్రయాణాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.